నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 04, మార్చి 2024 పేజీలు: 04



# గెలుపు, ఓటములు సహజం..

- బీజేపీ సీనియర్ నాయకుడు ఈటెల రాజేందర్
- కంటోన్మెంట్ ప్రాంతం నుండి జాతీయస్థాయికి ఎంతోమంది ప్రతినిధ్యం వహించారు: అద్దంకి
- ఘనంగా ముగిసిన కార్డినల్ ఫుట్ బాల్ టోర్నమెంట్..




**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తిరుమలగిరిలో గత వారం రోజులుగా జరుగుతున్న కార్డినల్ ఫుట్ బాల్ టోర్నమెంట్స్‌ను యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఆదివారం నాడు ముగింపు కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి ఈటెల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ పోటీలో పలక్ నామ టీము విజేతగా నిల్వగా, రన్నర్‌గా హైదరాబాద్ గ్లోబ్ టీం రన్నర్‌గా నిలిచింది. గెలుపొందిన టీములకు నగదు బహుమతితోపాటు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందరర్ మాట్లాడుతూ... తెలంగాణ వచ్చాక రాజకీయ నాయకుల మధ్య అధికార పక్షమైన ప్రతిపక్షమైన ఇతర పార్టీలైన మాట్లాడే తీరులో చాలా వ్యత్యాసాలు ఉన్నాయని తారాస్థాయిలో విమర్శలు నెలకొన్నాయని రాగద్వేషాలు వదిలేసి అందరూ కలిసిమెలిసి ఉండాలని పేర్కొన్నారు. అద్దంకి దయాకర్ మాట్లాడుతూ... క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, కంటోన్మెంటులో జాతీయస్థాయిలో మిగతా 2లో..



# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి తగిన గుణపాఠం చెప్పాలి

## బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గువ్వల బాలరాజు

**అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ మార్చి 3:**

నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలనీ బిఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజి శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. అదేవిధంగా గత ఎన్నికల్లో సమయంలో డిసెంబర్ 9న రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులకు నీలవ్వకుండ మిగతా 2లో..

# ఎంపీ అభ్యర్థి గెలుపునకు సమైఖ్యంగా పనిచేయాలి..

## కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ..

**అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ మార్చి 3:**

**నాగర్ కర్నూల్ జిల్లా** బల్మూరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వాలంటే మనమందరము కలిసిమెలిసి సమైక్యత పనిచేసే నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిని అత్యధిక ఓట్లతో గెలిపించే విధంగా పనిచేయాలని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను ఇప్పటి వరకే అమలు చేశామని దానిని ప్రజల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకెళ్లి ప్రజలకు తెలియజేయాలని సూచించడం జరిగినది. అదేవిధంగా బలమూరు మిగతా 2లో..



# గెలుపోటములు సహజం

(మొదటిపేజీ తరువాయి..)

ఫుట్బాల్ ఆడిన క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని, రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆయన క్రీడాకారులకు తెలిపారు. యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ ఆరుల్ రాజ్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్, ప్రముఖ క్రీడాకారుడు ముఖేష్, రైమైండ్ హార్వుడ్, రాయ్ డన్ రోజ్, అల్వాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ జీవకన్, కంటోన్మెంట్ మాజీ వైస్ చైర్మన్ జయప్రకాష్, కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ కుమార్, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి గెలుపునకు సమైఖ్యంగా పనిచేయాలి



(మొదటిపేజీ తరువాయి..)

మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలు నన్ను ఆశీర్వదించారు కనుకనే నాకు ఇంత మెజార్టీ వచ్చిందని తెలియజేశారు . అదేవిధంగా పార్లమెంటు ఎన్నికల్లో కూడా అదేవిధంగా ఎంపీ అభ్యర్థిని ఆశీర్వదించి నాగర్ కర్నూల్ పార్లమెంటు లోనే మన నియోజకవర్గం నుంచి అత్యధికంగా మెజార్టీ ఇవ్వాలని కార్యకర్తలను మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను తెలియజేయడం జరిగినది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొనడం జరిగినది.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి తగిన గుణపాఠం చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తోందని మండిపడ్డారు. నాడు తెలంగాణ రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ నా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే తపనతో ప్రాజెక్టులు నిర్మించి రైతాంగానికి సాగునీరు అందించి రైతులను రారాజులుగా మార్చా రని పేర్కొన్నారు. మా ప్రభుత్వంలో భర్తీ చేసిన ఉద్యోగాలు, నేడు మేము భర్తీ చేశా మని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కావున నాగర్ కర్నూల్ పార్లమెంటు నియో జకవర్గం ప్రజలు ఈ విషయాన్ని గమనించి పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గణేష్ రావు, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు సురేందర్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేఘశ్రీ హాస్పిటల్‌ను ప్రారంభించిన సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

- మెడికల్ క్యాంపు ప్రారంభించిన బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు
- క్యాంపులో మందులు అందజేసిన ప్రముఖ ఎముకలు, కీళ్లు వైద్య నిపుణులు పారుపల్లి నిశాంత్
- ధన్యజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిద్దాం – సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్





(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 03:

బోనకల్ మండలంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం, బడుగు బలహీన వర్గాల బాగుకోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన ప్రకాశరావు ధన్యజీవి అని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. అదివారం మండల కేంద్రంలోని మేఘ శ్రీ హస్పటల్ నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవా న్ని ఘనంగా నిర్వహించారు. దీనితో పాటు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపుకు నేటికి విజయవంతంగా 42వ క్యాంపు చేరింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పోటు ప్రసాద్ పాల్గొని మేఘశ్రీ హస్పటల్ నూతన బిల్డింగ్‌ను ప్రారంభించి, క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధిర తాలుకాలో కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతం చేయడంలో తూము ప్రకాశరావు కృషి ఎనలేనిదన్నారు. కలకోట, రాయన్నపేట దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు కలకోట చేపల సోసైటీ దళితులకు చెందేలా పోరాటం చేసి, ఆ పోరాటంలో సఫలికృతమయ్యారని, బంజర భూములకు పేదలకు దక్కేలా భూపోరాటం చేశారన్నారు. ప్రకాశరావు మరణించి నేటికి 41 సంవత్సరాలు అవుతున్నా, ఈ ప్రాంత ప్రజలు గుండెల్లో నేటికి చిరస్కరణీయుడిగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలను బత్తినేని చారిటబుల్ ట్రస్ట్, ఆయన కుటుంబీకులు, సిపిఐ మండల సమితి కొనసాగించడం అభినందనీయమన్నారు. బత్తినేని చారిట బు ల్ ట్రస్ట్ ఛైర్మన్, నారాయణపురం సహా కార సంఘం అధ్యక్షు లు: బత్తినేని నాగప్రసాద రావు, వారి సతిమణి బత్తినేని నీరజలు మాట్లాడుతూ.. బిపి, షుగర్ వ్యాధులులతో వాధపడుతున్న వారు వైద్యకోసం ఖమ్మం, ఇతరత్ర పట్టణా లకు వెళ్లి వైద్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని, వీరికి నెలకు వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సదృద్దేశ్యంతో బిపి, మగర్, కంటి ప్రత్యేక క్యాంపును రూపొందించి ప్రతి నెల మొదటి అదివారం నిర్వహిస్తున్నామన్నారు. మండల ప్రజలు ఈ క్యాంపును సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రముఖ వైద్యులు పారుపల్లి గొర్కె తనయులు, ప్రముఖ ఎముకలు, కీళ్లు వైద్యనిపుణులు పారుపల్లి నిశాంత్ మాట్లా డుతూ... నేటి ఉరుకుల పరుగుల జీవితం లో మన అలవాట్లు అనేక అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయన్నారు. పిల్లలు మొదలు యువత, మధ్య వయస్సు వారిపై వివిధ రూపాల్లో ప్రభావాన్ని చూపిస్తున్న యని తెలియజేశారు. మిగత శరీర అవయ వాల నూదిరిగానే ఎముకలు, కీళ్లు ఎంతో ప్రాధా న్యత చోటుచేసుకున్నాయ న్నారు. వయస్సు పెరిగే కొద్ది శరీరలో కాల్షియం స్థాయిలు తగ్గుతాయని, చిన్న ప్రమాదా లకే ఎముకలు విరగడం జరు గుతుంచన్నారు. ప్రతి –



సంవత్స రానికోకసారి వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యులను సంప్ర దించడం వల్ల చాలా అనారోగ్య సమస్యల నుండి బయట పడవ చ్చున్నారు. ఈ వైద్య క్యాంపులో మేఘశ్రీహాస్పటల్ ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు డి సాయికుమార్ బిపి, షుగర్ వైద్య సేవలు అందించగా, ఎన్వి రావు డెంటల్ మల్టీస్పెషాలిటీ ప్రముఖ దంత వైద్యనిపుణులు జంగా నిఖిల్ కుమార్, నోటిలో పుండ్లు, మచ్చులు, క్యాన్సర్ నిర్ధారణ వైద్య నిపుణులు వైద్య నలమల్ల శిల్పలు వైద్య సేవలు అందించారు. నేత్ర హైకేర్ వైరా శ్రీకాంతే కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి, అతి తక్కువ ధరలకే కళ్లజోళ్లను అందజేశారు. ఈ క్యాంపును క్యాంప నిర్వాహకులు, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండల రావు, ఆకెన పవన్, యంగల గిరిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బండారుపల్లి వెంకయ్య, ప్రకాశరావు సతిమణి తూము సుశీలమ్మ, ఆయన సోదరి బండారుపల్లి జానకి, సెపేట జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ మండల సహయ కార్యదర్శి జక్కుల రామారావు, ఎలూరి పూర్ణచంద్, ఎలూరి కృష్ణప్రసాద్, బోళ్లప్రసాద్, దా రగాని కృష్ణ, బిళ్ల విశ్వనాధం, ప్రముఖ ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, మండల, ప్రముఖులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

వేములపల్లి (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 3:

వేములపల్లి మండల కేంద్రంలోని ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసిన వేములపల్లి మండల ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు పుట్టిన పసిపిల్లల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేసుకోని అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి, మరియు వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ సుచరిత, సంజయ్, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రెస్‌క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 03:

మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంక్ పైన నూతనంగా ఏర్పాటు చేయబడిన ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి పాల్గొననున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి కార్యవర్గ సభ్యులు తెలిపారు.కావున మండల, అధికారులు,ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# పోలియో చుక్కలు వేయిద్దాం...

- పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, మల్లాపూర్:

దేశవ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి బంగారి భవిష్యత్తుకు బాటలు వేయాలని పోలియో చుక్కలు చంటి బిడ్డ నిరోధక శక్తిని పెంచే సంజీవిని అని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

నేటి ఫోకస్ న్యూస్



## చిన్నారులను పోలియో మహమ్మారి నుండి సంరక్షిద్దాం

# వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** మార్చి 3 ఆదివారం రోజున దేశవ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పోలియో టీకా చిన్నారుల్లో వచ్చే పోలియో వ్యాధి నివారణకు ఉపయోగించే టీకా ఇది క్రియ రహిత ఇంజక్షన్ ఐ పి వి గా మరియు నోటి టీకా ఓపివి గా రెండు రకాలుగా ఉపయోగించబడుతుంది ఈ రెండు టీకాలు ప్రపంచంలో చాలా ప్రాంతాలలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడారు ఈ కార్యక్రమంలో చిలుక నగర్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రెండు పోలియో చుక్కలు పిల్లల జీవితానికి వెలుగు

### పోలియో చుక్కలు వేసిన మాజీ బోర్డ్ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్..







**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** పల్స్ పోలియో సందర్భంగా కంటోన్మెంట్ బోయిన్ పల్లి 1వ వార్డు, ఆరో వార్డు పరిధిలోని మహాత్మనగర్ కమిటీ హాల్, సెవెన్ టెంపుల్ వద్ద పోలియో కార్యక్రమంలో మాజీ బోర్డ్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పాల్గొని పర్యవేక్షించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ఐదేళ్లలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని జంపన ప్రతాప్ అన్నారు. ఈ కార్యక్రమంలో దఫెదర్ రామకృష్ణ, ముఖేష్, వర, పవన్, రాజు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్య నాయక్



**అచ్చంపేట నియోజకవర్గ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 3**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన విస్తృత సమావేశంలో జిల్లా కార్యదర్శి దేశనాయక్ మాట్లాడుతున్న సందర్భంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాంగానే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఈ దేశ యువతకు కల్పిస్తానన్న మోడీ ఉన్న ఉద్యోగాలకు గ్యారెంటీ లేకుండా చేస్తున్నాడని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశా నాయక్ ఆరోపించారు

ఆదివారం రోజు సీపీఎం పార్టీ కార్యాలయంలో డివిజన్ స్థాయి విస్తృత సమావేశం సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి, రైల్వే, బ్యాంకు, రోడ్లు విమానయానం, ఉక్కు పరిశ్రమలు, ఇలాంటి భారీ పరిశ్రమలను సంస్థలను ప్రైవేటు కరించడం దుర్మార్గమని వారు అన్నారు. ఈ దేశంలో ఉన్న బడా పెట్టుబడిదారులకు రాయితీలు ఈ పది సంవత్సరాలక కాలంలో 11 లక్షల కోట్ల రూపాయలు రాయితీలుగా ప్రకటించడం చేశారు. కానీ ఈ దేశంలో రైతు ఆరుగాలం కష్టపడి పండించే పంటకు గిట్టుబాటు ధర ఎంఎస్పి ఉండాలని ఢిల్లీలో లక్షలాదిమంది పోరాటం చేస్తుంటే నోరు మెదపటం లేదని ఆరోపించారు. పోరాటం చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా పోలీసులను పెట్టి దాడులు చేసి రైతుల ప్రాణాలను తీస్తున్న మోడీకి ఈ దేశ ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఈ దేశంలో ఉండే రైతాంగం కార్మికుల పట్ల యువకుల పట్ల ఆలోచన చేయడం లేదని బిజెపి ప్రభుత్వాన్ని కాపాడడం కోసం వేల కోట్ల రూపాయలు విరాళాలు ఇచ్చే బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని అన్నారు. ఈ దేశంలో ఉండే సర్వ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెట్టడమే వారి విధానం అన్నారు. ఇప్పటికైనా ఈ దేశంలో ఉండే రైతాంగం, కూలీలు ,కష్టజీవులు, కార్మికులు, యువత బిజెపి ప్రభుత్వం యొక్క విధానాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేసి ఓడించడం కోసం కృషి చేయాలన్నారు. మతం పేరుతో బిజెపి ప్రభుత్వం రాజకీయం చేయడం తగదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇప్పటికైనా ఈ దేశం భారత రాజ్యాంగం పట్ల గౌరవంతో మెలగాలని హితుబోధన చేశారు. ఒకపక్క రాజ్యాంగం చెపుతూనే మరోపక్క రాజ్యాంగాన్ని తూర్పు పొడిచే విధానాల్ని అవలంబిస్తుందని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ అచ్చంపేట మండల కార్యదర్శి మల్లేష్ ఉప్పునుంతల మండల కార్యదర్శి నాగరాజు నాయకులు లాల్ మహ్మద్, వెంకటయ్య సైదులు, లక్ష్మయ్య, రాములు, బక్కయ్య, శ్రీరాములు కృష్ణయ్య తదితరులు ఉన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి









**దామారచర్ల (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 03 :** దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా గ్రామస్థులు, యువకులు ఎన్నో ఏళ్లుగా ఊరికి గ్రౌండ్ కోసం ఎదురుచూస్తున్న వారికి ఎమ్మెల్యే గెలిచిన వెంటనే ఊరికి గ్రౌండ్ నీ ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని క్రీడాకారులు, యువకుల ప్రతిభను గుర్తించేందుకు వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్ పోటీలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అన్నారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు ఆర్గనైజేషన్ టీం మెంబర్స్ బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కుర్ర లక్ష్మీరాజ్యం పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 03 :** మిర్యాలగూడ పట్టణం 30వ వార్డు కౌన్సిలర్ కుర్ర చైతన్య తల్లి అయినటువంటి కుర్ర లక్ష్మీరాజ్యం స్వస్థలం విజయవాడ ఆమె స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మరియు మిర్యాలగూడ బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట పూనాటి లక్ష్మీనారాయణ, సాదినేని శ్రీనివాసరావు, ఎంఏ కరీం, కట్టూరి శ్రీనివాస్, వింజ%శీ% శ్రీధర్, అన్నపర్తి గంగాధర్, అయిల వెంకన్న గౌడ్, దుర్గాప్రసాద్, సత్యం తదితరులు ఉన్నారు..





## శ్రీశైలం పాదయాత్ర చేస్తున్న శివ స్వాములకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ మార్చి 3**





నాగర్ కర్నూలు జిల్లా అమరాబాద్ మండలంలోని మన్ననూరు గ్రామంలో ఆదివారము మహబూబ్ నగర్ నారాయణపేట మక్తల్ రాయచూర్ కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి శ్రీశైలం పాదయాత్ర చేస్తున్న శివ స్వాములకు మరియు భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని శివ స్వాములకు మరియు భక్తులకు అన్నదానం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ శ్రీశైలం పాదయాత్ర చేసే స్వాములు మరియు భక్తులు మరియు రవాణా ద్వారా వెళ్లే భక్తులకు కూడా మార్గమధ్యలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలియజేస్తూ స్వాములకు ఇబ్బంది కలవద్దని అనే ఉద్దేశంతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన నీటి బోరును శివ స్వాములు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగినది.

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరిక దారుఢ్యం : ఎమ్మెల్సీ కోటిరెడ్డి




**నల్లగొండ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 03 :** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ బి.సి వెల్ఫేర్ స్కూల్ మైదానం నందు నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆహ్వానం మేరకు వారు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బాలుర సీనియర్ 70వ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. ముందుగా కబడ్డీ పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీని యన్.సి.సి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తదనంతరం ఆయా జిల్లాల వారీగా నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ను తిలకించి, కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీని కబడ్డీ అసోసియేషన్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించి మేమొంట్లు అందజేశారు. ఈ పోటీల సందర్భంగా ఎమ్మెల్సీ యం.సి కోటి రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యంతమైన సమాజాన్ని నిర్మించాలంటే క్రీడా మైదానం నుంచి ప్రారంభమవుతుందని క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీర దారుఢ్యం కలుగుతుందని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులను కోరారు. అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క జట్టును ఎమ్మెల్సీ అభినందించారు. నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ లో అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలను నిర్వహించిన నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు భూలోకరావు, కార్యదర్శి కర్తయ్య, తిరుమలగిరి సాగర్ మండల ఎంపీపీ భగవాన్ నాయక్, నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, వివిధ జిల్లాల నుండి వచ్చిన కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, మేనేజర్స్, కోచ్ లు, వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.








## పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ






**అచ్చంపేట నియోజకవర్గ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ మార్చి 3**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఆదివారం పట్టణంలోని పలువ వార్డులో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న పల్స్ పోలియో కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరిశీలించి అక్కడున్న చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తల్లితండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు తద్వారా పోలియోను అంత మోదించి పోలియో రహిత్య దేశాన్ని నిర్మిద్దాం అని అన్నారు అదేవిధంగా వైద్య సిబ్బందితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజల్లో చైతన్యం తెచ్చి పోలియో చుక్కలు వేయించే విధంగా కృషి చేయాలని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు పాల్గొనడం జరిగింది

# నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ సదస్సుకి పిలుపునిచ్చిన

### - వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు

**నల్లగొండ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 03 :** ఈనెల 6వ తేది బుధవారం రోజున ఉదయం 11 గంటలకు రైల్వే ట్రాక్ పక్కన ఐ.టి టవర్ ఎదురుగా జే.ఎస్.ఎమ్ గార్డెన్స్ లో జరగబోయే నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ సదస్సును పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాల దివ్యాంగులు సోదరులు సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు తెలిపారు. నల్గొండ పట్టణం స్థానిక అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ 6వ తారీకు జరగబోయే నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల ఆత్మబంధువు మహా జననేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని. ఈ కార్యక్రమానికి నల్గొండ ఏడు నియోజకవర్గాల్లో ఉన్న వికలాంగులు అత్యధిక



సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిలుముల జలంధర్, జిల్లా ఉపాధ్యక్షులు వీరబోయిన సైదులు యాదవ్, జిల్లా భాస్కర్, చిట్యాల మండల అధ్యక్షులు చిరబోయిన యాదయ్య యాదవ్, మాడుగులపల్లి నాయకులు పెరమల రవి, నల్గొండ మండల నాయకులు ఏసన్న, గాండ్ల విజయ్ కుమార్, పి. లింగయ్య, నగేష్, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ప్రవేశానికి షెడ్యూల్ విడుదల

### - అవకాశాన్ని వినియోగించుకోవాలన్నా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ మార్చి 3**



గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యములో ప్రతిష్టాత్మకంగా 2024-25 విద్యా సంవత్సరానికి ఆశ్రమ ఉన్నత పాఠశాల, బోయినపల్లి నందు వాటర్ స్పోర్ట్స్ అకాడమి యందు కయాకింగ్, కనోయింగ్, సెయిలింగ్ మరియు పెన్సింగ్ మొఎఎన క్రీడల యందు బాల / బాలకలకు శిక్షణ ఇవ్వడము జరుగుతంది. స్పోర్ట్ అకాడమి యందు 5వ తరగతి ప్రవేశానికి గాను విద్యార్థినీ / విద్యార్థుల ఎత్తు, బరువు, స్టాండింగ్ జంప్, బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో. 30 మీటర్ ఫ్లయింగ్ స్టాట్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 6 %శ% 10 కెటిల్ రన్ మరియు 800 మీటర్ల పరువు పందెం నిర్వహించబడును. ప్రతిభ ధారముగా 5వ తరగతిలో ప్రవేశానికై జిల్లా నుండి (10) మంది బాలురు మరియు (10) మంది బాలికలనుఎంపికచేయడము జరుగుచున్నది.

ఈ ప్రవేశానికై వయస్సు తేది: 31.08,2024 నాటికి 9 నుండి 11 సంవత్సరాలు ల వయస్సు వుండి ప్రస్తుతము 4వ తరగతి చదువుతున్న జిల్లాలోని బాల బాలికలు అర్హులు, జిల్లా స్థాయి ఎంపికలను తేది: 05.03.2024 ఉ 10:00 గ నుండి సా 6.00 లకు వరకు ట్రైబల్ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ అచ్చంపేట్ నందు నిర్వహించబడతాయి. తుది ఎంపికలు 21.03.2024 వరకు స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్, హైదరాబాదు నందు జరుగుతాయి. ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు (02) పాస్ పోర్టు సైజు ఫోటోలు, ప్రస్తుతము చదువుచున్న బోనఫైడ్ మరియు ఆధర్ కార్డు జిరాక్స్ కాపీలతో తేది: 05.03.202 నాడు ఎంపిక జరిగి ఎన్టీఆర్ మినీ స్టేడియం-అచ్చంపేట్, యందు హజరు కావలెను. ఇతర వివరములకు సంబంధిత జిల్లా సహాయక గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం అచ్చంపిటి నాగర్ కర్నూల్ జిల్లా,యందు సంప్రదించగలరని నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి తెలియజేయమైనది.

అకాడమీ సెల్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి. భీమ్లు నాయక్ - సెల్ నెం. 9010615106

అకాడమీ సెల్-పి.యం.ఆర్.సి ఎ.సి.యం. ఓ డి. తిరుపతయ్య అకాడమీ సెల్ 7981525389 ఏదైనా సందేహాలకు పై అధికారులను సంప్రదించవలసిందిగా తెలియజేయడం జరిగినది

## పోలియో కేంద్రాలలో పిల్లలకి పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చ్ 03 :** ఆదివారం పోలియో దినం సందర్భంగా మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో, మరియు పలుచోట్ల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రతీ గ్రామంలో, వాడల్లో పోలిగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కావున ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన తెలంగాణ రాష్ట్రన్ని పోలియో రహిత రాష్ట్రంగా నిర్మించేందుకు భాగస్వామ్యులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆశ వర్కర్లు, బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.